నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 22, డిసెంబర్ 2023









## తాసిల్దార్ కార్యాలయంలో

# అవినీతి అధికారి..?

- వేల క్యూబిక్ మీటర్లలో అక్రమ ఇసుక డంపులు
- గుత్తేదారులతో కుమ్మక్కైన రెవిన్యూ అధికారి
- అడిగితేకాని స్పందించిన తహసిల్దార్
- విచారణ చేపట్టమని ఆదేశాలు

మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పినపాక నియోజకవర్గంలోని ఓ మండల తహసీల్దార్ కాసులకు కక్కుర్తిపడి ఇసుక గుత్తేదారులతో అక్రమాలకూ పాల్పడుతున్నాడని తీవ్ర విమర్శలు వస్తున్నాయి .ఇదేంటీ అని అడిగినవారి ఫోటోలను తీసి గుత్తేదారులకు పంపిస్తున్నాడంటే ఇసుక ర్యాంపుల్లో ఎలాంటి అక్రమాలు చేస్తున్నారో తేటతెల్లం అవుతుంది . వివరాల్లోకి వెళితే మణుగూరు మండల పరిధిలోని గోదావరినది పరివాహక ప్రాంతాల్లోని రామంజవరం, సాంబాయిగూడెం, పరిసర ఇసుక ర్యాంపుల్లో వేల క్యూబిక్ మీటర్లు.. పదుల సంఖ్యలో... సమీప ప్రాంతాల్లో డంపులను ఏర్పాటు చేసి లారీల్లో దూరప్రాంతాలకు అక్రమ రవాణా చేస్తున్నారు .రెవిన్యూ అధికారి గుత్తేదారులకు వంత పడుతున్నందునే అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజా ప్రతినిధులు ,స్థానికులు ఆరోపిస్తున్నారు .

2 లో..

### పాల్వంచ మున్సిపాలిటీలో డిఎంఎఫ్‌టి నిధుల

## కేటాయింపులో అక్రమాలు

-ప్రజల అవసరాలు కాకుండా కాంట్రాక్టర్లు, నాయకులకు అనుకూలంగా టెండరులు
-జీరో పర్సెంటేజ్ కు టెండరులు పొందడంలో అవినీతి



2 లో..

## రాజ్యాంగ వ్యవస్థను అవహేళన చేయటమే ఇండియా కూటమి సంస్కృతి

-బీజేపీ జిల్లా అధ్యక్షులు
కే వి రంగాకిరణ్

2 లో..



# కోట్లు మింగిన బ్యాంక్...?

- ప్రముఖుల ఖాతాల నుంచి కోట్లు మాయం.
- రోజులు గడుస్తున్న కొలిక్కి రాని వైనం.
- బ్యాంక్ సిబ్బంది నిర్వాకం తో నమ్మకాన్ని కోల్పోతున్న ఖాతాదారులు.
- పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయితీ.
- పూర్తి ఆధారాలతో రావాలని కోరిన పోలీస్ అధికారి.
- రహస్యంగా సెటిల్మెంట్ చేస్తున్న ప్రముఖ బ్యాంక్ అధికారులు.




2 లో..

# కోట్లు మింగిన బ్యాంక్..?

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ కంచె చేను మేస్తుంది. అవును మీరు విన్నది నిజమే, పట్టణంలోని ఓ పేరు మోసిన ప్రైవేటు బ్యాంకు లో సుమారు 2 కోట్ల, 50 లక్షల నగదు మాయమైంది. డబ్బు మాయంలో ఆ బ్యాంకులోని ఓ సిబ్బంది హస్తముందనీ గుస,గుసలు వినిపిస్తున్నాయి. విషయం జరిగి సుమారు 10, 15 రోజులు గడుస్తున్నా బ్యాంకు సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రముఖులతో సెటిల్మెంట్లకు దిగుతున్నారని విశ్వసనీయ సమాచారం. తమ పరువు పోవద్దని, బ్యాంకు పై నమ్మకం సన్నగిల్లవద్దని నానాతంటాలు పడుతున్నారు బ్యాంకులోని మిగిలిన సిబ్బంది. ఖాతాదారులు ఫిక్స్ డిపాజిట్లు, సేవింగ్ అకౌంట్లు, తదితరాల ద్వారా బ్యాంకులో దాచుకున్న నగదును గుట్టుచప్పుడు కాకుండా అదే బ్యాంకులో పని చేస్తున్న ఓ ఉద్యోగి చడీ,చప్పుడు లేకుండా కాజేయడంతో విస్తుపోవటం ఖాతాదారుల వతైంతే .అవాక్కవటం ప్రైవేట్ బ్యాంక్ ప్రదాన బ్రాంచ్ దైంది. కాజేసిన సొమ్మంతా పట్టణంలోని పేరు మోసిన ప్రముఖులదే కావడం, వారంతా విషయాన్ని బహిర్గతం కాకుండా ,తమ నగదు ,తమకు వస్తే చాలంటూ బ్యాంకు సిబ్బందితో సెటిల్మెంట్లు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఖాతాదారులే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతుండడంతో ఇదే అందివచ్చిన అవకాశం అంటూ, బ్యాంకు సిబ్బంది కూడా ఎంతో కొంత వెనకేసుకోవచ్చని తలంపుతో సెటిల్మెంట్లకు సై అంటున్నారని తెలియవచ్చిన సమాచారం. ప్రైవేట్ బ్యాంకులో భారీ మొత్తంలో నగదు మాయమై 15 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు బ్యాంకు అధికారులు, ఖాతాదారులు కానీ పోలీసులను ఆశ్రయించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. పేరు మోసిన బ్యాంకు కావటం, ఖాతాదారులు,బ్యాంక్ నుండి ఎటువంటి ఫిర్యాదు రాకపోవటంతో పోలీసులు కూడా ఇన్ని రోజులు గమ్మునుండారు.ఆ నోటా,ఈ నోటా పడి పంచాయితీ పోలీసులకు చేరటంతో , పోలీస్ అధికారి బ్యాంకు అధికారులను పూర్తి ఆధారాలతో రావాలని,ఆడిటింగ్ ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించి ఆదారాలు అందించాలని కోరినట్లు తెలుస్తుంది. భారీ స్థాయిలో బ్యాంకులో నగదు మాయమవుతున్నా, ఎందుకు బ్యాంకు అధికారులు మీనమేషాలు లెక్కించారని, పేరు మోసిన బ్యాంకులో ఎప్పటికప్పుడు ఆడిట్ల ద్వారా పూర్తి సమాచారం తెలిసే అవకాశం ఉన్నా, ఎందుకు డబ్బు మాయం జరిగిన విషయాన్ని అంత రహస్యంగా ఉంచారనే ప్రశ్నలకు పోలీసులే సమాధానం తెలుసుకోవాలని,బ్యాంకుల్లో కుండా సొమ్ముకు భద్రత లేకపోతే ఎలా అని,ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో అవినీతి అధికారి..?

మణుగూరు మండలంలోని రూలర్ ఏరియాల్లో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాంబాయిగూడెం , రామంజవరం, కొండాయిగూడెం ప్రాంతాలలో చేపట్టిన రైల్వే లైన్ నిర్మాణం, భద్రాద్రి పవర్ ప్లాంట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ డబల్ బెడ్రూంలు నిర్మాణానికి మంజూరు అయినటువంటి కోట్ల రూపాయల నిధులను వినియోగించి అధికారికంగా ఉపయోగించవలసిన ఇసుకను, అడ్డదారిన గోదావరి ప్రాంతం నుండి నేరుగా ట్రాక్టర్ల ,లారీల ద్వారా సరఫరా చేస్తున్న సదరు రెవిన్యూ ఇన్స్పెక్టర్ తెలిసి తెలవనట్లుగా వ్యవహరిస్తున్నారు .గుత్తేదారులతో గుట్టుచప్పుడు కాకుండా ఒప్పందాలు కుదుర్చుకొని ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతూ అవినీతికి పాల్పడుతున్నాడు.మండల పరిధిలో పలు గ్రామాలలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి అంటే నా వల్ల కాదని ఎలక్షన్ డ్యూటీ ల వల్ల మేము ఏమీ చేయలేమని, ఎవరైనా సమాచారం ఇస్తేనే చర్యలు తీసుకుంటాం అనే మాటలకూ ఉన్నతాధికారులు విస్తుపోకతప్పదు . ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు పిర్యాదులు అందినట్లు సమాచారం ఇసుక అక్రమ రవాణాకు సహకరించిన సంబంధిత అధికారిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగిన చర్య తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..ఉన్నతాధికారులు ఎం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సింది.

## రాజ్యాంగ వ్యవస్థను అవహేళన చేయటమే ఇండియా కూటమి సంస్కృతి



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –రాజ్యాంగ వ్యవస్థను అవహేళన చేయటమే ఇండియా కూటమి సంస్కృతి అని బీజేపీ జిల్లా అధ్యక్షులు కే వి రంగాకిరణ్ అన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ బస్టాండ్ సెంటర్ లో గురువారం బీజేపీ నాయకులు నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగా కిరణ్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధన్ ఖడ్ ను విపక్ష కాంగ్రెస్ ఎంపీలు అవహేళన చేయడాన్ని భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ ఆవరణలో విపక్ష కాంగ్రెస్ ఎంపీలు రాజ్యసభ చైర్మన్ ను అనుకరిస్తూ వారి హావభావాలను చూపెడుతూ ఎగతాళి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు.టిఎంసి ఎంపీ కళ్యాణ్ బెనర్జీ రాజ్యసభ చైర్మన్ ని అనుకరించడం , ఆ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ తన మొబైల్లో చిత్రీకరించడం చూస్తుంటే ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ వ్యవస్థను అవమానించటమే ఇండియా కూటమి సంస్కృతి అని దుయ్యబట్టారు. రాజ్యసభ చైర్మన్ అవమానించిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని, వారిని రాజ్యాంగ పదవుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు వెంకటేశ్వర్లు , జైన్, కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నరేంద్రబాబు, అశ్వరావుపేట అసెంబ్లీ కన్వీనర్ గొట్టేపోలు శ్రీనివాస్, పినపాక అసెంబ్లీ కన్వీనర్ బిక్షపతి, ఇల్లందు అసెబ్లీ కన్వీనర్ గోపి కృష్ణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మ, పైడిపాటి రవీందర్, బిజెవైఎం వంశీ, నాళ్ళ సోమసుందర్, ఎస్ సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి,బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, కేశగాని శ్రీనివాస్ గౌడ్, జల్లారపు శ్రీనివాస్, లింగంపల్లి రమేష్,బాలాజీ, రామయ్య, నాగరాజు, మహేష్, పసుమర్తి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మున్సిపాలిటీలో డిఎంఎఫ్టి నిధుల కేటాయింపులో అక్రమాలు

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్)– జిల్లాలో ప్రముఖ పారిశ్రామిక పట్టణమైన పాల్వంచ మున్సిపాలిటీకి కేటాయించిన రూ 40 కోట్ల డిఎంఎఫ్టి నిధులలో పలు అక్రమాలు జరిగి, కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు తెలుస్తుంది. ఇటీవల తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరగకముందే డి.ఎంఎఫ్టి రూ 40కోట్ల నిధులను పాల్వంచ మున్సిపాలిటీ కి కేటాయించడం జరిగింది. అయితే ఈ నిధులు ప్రజల మౌలిక అవసరాలకు అనుగుణంగా అత్యంత అవసరమైన చోట ఖర్చు చేయాలి. పంచాయతీ రాజ్. ఆర్ అండ్ బి శాఖలకు కూడా ఈ నిధులలో కొంత సొమ్ము కేటాయించగా పనులకు టెండర్లు పిలవడం జరిగింది. ఈ రూ 40 కోట్ల నిధులలో టెండరులు కేటాయించక ముందే నాటి పాలకులకు 10 నుండి 12 శాతం వరకు పర్సెంటైజ్ వెళ్లిందని తెలుస్తుంది. అందువల్ల జీరో పర్సెంటేజ్ తోనే కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకోవడం జరిగింది. దింతో ప్రభుత్వానికి సుమారు రూ 5 నుండి 6 కోట్ల వరకు నష్టం జరిగినట్లు తెలుస్తుంది. ఈ రూ 40 కోట్ల పనులు 7, 8 మంది పెద్ద కాంట్రాక్టర్ల చేతుల్లోకి మాత్రమే వెళ్లినట్లు సమాచారం. ఈ కాంట్రాక్టర్లు చిన్న చిన్న కాంట్రాక్టర్ల కు సుమారు 15శాతం చొప్పున పనులు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పలుకుబడి లేని చిన్న కాంట్రాక్టర్ల కు పెద్ద కాంట్రాక్టర్లు 15 నుండి 20 శాతం వరకు పెంచి అమ్ముకుంటున్నారు. ఇదంతా అధికారుల కనసన్నుల్లోనే జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధి, జిల్లా అధికారులు ఈ విషయం పై సమగ్రంగా విచారణ జరిపి, అవసరమైతే టెండర్లు "రీ కాల్ " చేసి సక్రమంగా పనులు జరిపించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## టిబిజికెఎస్ "ఖాళీ"

**-పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు**

**-హైదరాబాద్ బయలుదేరి వెళ్లిన ముఖ్య నాయకులు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిబిజికెఎస్ అధినాయకత్వం పోటీ నుంచి తప్పుకోవడంతో ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొత్తగూడెం ఏరియాకి చెందిన ఆ యూనియన్ నాయకులు కాంగ్రెస్ లో చేరనున్నారు. ప్రధానంగా టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరేందుకు సన్నాహాలు చేసుకున్నారు. ఈ మేరకు గురువారం రాత్రి ప్రత్యేక వాహనంలో నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.ఈ ఎన్నికల నుండి టిబిజికెఎస్ పోటీచేయడం లేదంటూ ఆ యూనియన్ అధినాయకత్వం ప్రకటించడంతో ఇప్పటికే ఆ యూనియన్ అధినాయకులు బి వెంకట్రావు, ఎంరాజిరెడ్డి, కే మల్లయ్య లు యూనియన్ కి రాజీనామా చేసినట్లు ప్రకటనలు సైతం వెలువడ్డాయి. దింతో టిబిజికెఎస్ నాయకులు , కార్యకర్తల ఒత్తిడి మేరకు తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ రజాక్ 'సూర్య తో' మాట్లాడుతూ వెల్లడించారు. యూనియన్ నుండి తప్పుకోవడం బాధగా ఉన్నప్పటికీ కార్మిక వర్గం నిర్ణయంతో పాటు రాష్ట్ర మంత్రి పొంగులేటి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ లో చేరుతున్నామన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎన్సిఇఆర్టి బృందం



అశ్వారావుపేట, సూర్య( మేజర్న్యూస్)– మండలంలోని నారాయణపురం, నందమూరి నగర్ ప్రాథమిక పాఠశాలలను ఎన్సిఇఆర్టి బృంద సభ్యులు గురువారం సందర్శించారు. ఈక్రమంలో తొలిమెట్టు నిర్వహణ తీరు, ఉపాధ్యాయులు పనితీరు, విద్యార్థుల సామర్థ్యాలను వారు పరిశీలించారు. టిఎల్ఎం వినియోగం, తరగతి గది బోధనాతీరు పరిశీలించి తొలిమెట్టు నిర్వహణ లో ఎదురవుతున్న సమస్యలను గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు దమ్మపేట మండలంలో 4 పాటశాలలు అశ్వారావుపేట లో 2 స్కూల్స్ సందర్శించామని కొన్ని చోట్ల మార్పు లు చేసుకోవాల్సి ఉంద ని అన్నారు. నందమూరి నగర్ పాటశాల ఉపాద్యాయులు మల్లికార్జునరావు పనితీరు ప్రశంస నీయంగా ఉందని ఇక్కడి విద్యార్థిల సామర్థ్యాలు అనుకున్న విధంగా సాధించారని అన్నారు. ఒక్కరే ఉన్నప్పటికీ చక్కగా కృషి చేస్తున్నారని అభినందించారు. రాష్ట్ర పరిశీలకులు కార్తీక్, మురళి లతో పాటు తొలిమెట్టు మండల నోడల్ అధికారి ప్రసాదరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హరిత, సి ఆర్ పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ని కలెక్టర్ చాంబర్లో కోవిడ్ ముందస్తు నియంత్రణ చర్యలపై వైద్యశాఖ అధికారులతో నియంత్రణ చర్యలపై సమీక్షించారు. జిల్లాలో కోవిడ్ వ్యాప్తి చెందకుండా ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మే నెల నుంచి కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదు కాలేదన్నారు. ఇప్పుడు కొవిడ్ లక్షణాలున్నవారికి పరీక్షలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో కొవిడ్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొవిడ్ నియంత్రణకు డ్రగ్స్, ఆక్సిజన్, వెంటిలేటర్లు, పీపీఈ కిట్లు, మాస్క్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు పాటించాలని చెప్పారు. తప్పనిసరిగా మాస్కులు ధరించాలని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రతి సామాన్యుడికి అందజేస్తాం

### -యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు



ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - కాంగ్రెస్ ఓటమిని ఆశించిన కోవర్ట్ లను పార్టీలో చేర్చుకోమని ఆ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కొరంపల్లి చెన్నారావు అన్నారు. టీఆర్ఎస్ పార్టీ లో పనిచేసి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆది నారాయణ ను ఓడించేందుకు పనిచేసిన నాయకులు ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యే కు దగ్గర అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎవరు ఎలాంటి వారో పార్టీకి తెలుసునని, కోవర్ట్ లను అండర్ లైన్ చేశామన్నారు. నిజాయితీగా పార్టీ కష్టకాలం లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ జెండా ను మోసిన కార్యకర్తలు అందరికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అపోహలకు తావులేకుండా ప్రతి కార్యకర్త నియోజకవర్గం లో ఉన్న పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలపై పోరాడాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రతి సామాన్యుడికి అందజేస్తామన్నారు.

## ఇంటింటికి అయోధ్య అక్షింతల పంపిణి



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - వచ్చే ఏడాది జనవరి 22 న అయోధ్యలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను జనవరి 1 నుండి 15వ తేదీ వరకు మండలంలోని ప్రతి ఇంటికి చేరవేసేందుకు గాను అశ్వాపురంలోని రామాలయ ప్రాంగణంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అశ్వాపురం మండల సమితి సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన అయోధ్య నుండి వచ్చిన స్వామివారి అక్షింతలను మండలంలోని ప్రతి గ్రామానికి అందజేసి జనవరి ఒకటో తేదీ నుంచి ప్రతి ఇంటికి పంపిణీ చేస్తామన్నారు. అందరిని ఈ దైవ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేయాలని సంకల్పించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అశ్వాపురం మండల సమితి సభ్యులు, రామభక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న సింగరేణి దినోత్సవ వేడుకలు

### -సింగరేణీయులు,పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరుపాల్గొని ఆనందించండి

### -జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి కే.బసవయ్య

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- దక్షిణభారత దేశ ఇంధన వనరుల అవసరాలను తీరుస్తూ 135 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తూ సంక్షేమ కార్యక్రమాల్లో తలమానికంగా నిలిచిన మన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలను డిసెంబర్ 23 వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఈ వేడుకలలో పాల్గొనే ప్రముఖ సినీ, టీవి కళాకారుల ప్రదర్శనల గోడ పత్రికను గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్‌లో జీఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.బసవయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలలో సింగరేణీయులు వారికుటుంబ సభ్యులు,పట్టణ పరిసర ప్రాంత వాసులు అందరూ పాల్గొని ఆనందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జీఎం(సెక్యూరిటీ) బి.ఆర్.దీక్షితులు, జీఎం(ఈఈ,సిఎస్ఆర్) కవితా నాయుడు, ఏజీఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డివై.పిఎం బి.సుశీల్, సీనియర్ పిఓ లు టి.శ్రీనివాస రావు, జి.కె.కిరణ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే .వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు ఎం సి .పోస్నెట్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ప్రభాకర్, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గృహకల్ప పంప్ హౌస్ లో

# మోటర్లు మాయం

### -అడిగిన పట్టించుకోని పంప్ ఆపరేటర్

### -ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోని మునిసిపల్ కమిషనర్



### - త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి లోని న్యూ గల గూడెం రాజీవ్ గృహకల్పలోని పంప్ హౌస్‌లో లక్ష రూపాయల విలువ చేసేమోటర్లు మాయ మైయ్యాయని రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.రాజీవ్ గృహకల్పలోని ఎవరిదో ఒకరిది హస్తం ఉండటం వలన ఈ మోటర్లు మాయమయ్యాయని అక్కడున్న లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోవడంలేదని రాజీవ్ గృహకల్ప పంప్ హౌస్ లోని వాటర్ ను రైల్వే కాంట్రాక్టర్‌కు అమ్ముకుంటుంటే ఈ విషయమై కమీషన్ కి తెలియజేసిన కూడా పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. పోలీసు వారు మున్సిపాలిటీ కమిషనర్ జోక్యం చేసుకొని ఈ విషయం మీద ఎంక్వైరీ చేసి దీనికి సంబంధించిన బాధ్యులపై చట్టారీత్యా చర్య తీసుకోవాలని రాజు గృహకల్ప లబ్ధిదారులు కోరుతున్నారు.



## వాలీబాల్ పోటీలో కాకతీయ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైనా మహేష్

### -అభినందించిన కళాశాల అధ్యాపకులు



లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) - స్థానిక శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి ఏ రెండవ సంవత్సరము చదువుతున్న సిహెచ్ మహేష్ ఈనెల 14, 15 తేదీలలో జరిగిన కాకతీయ యూనివర్సిటీ వాలీబాల్ సెలక్షన్స్ లో కాకతీయ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు యూనివర్సిటీ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే హవీలా, క్రీడా కమిటీ సభ్యులు డి రమేష్, డాక్టర్ ఎ వెంకటేశ్వర్లు విద్యార్థిని అభినందించారు. అలాగే విద్యార్థిని ప్రోత్సహించిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వై శ్రీనివాస్‌రావును కూడా అభినందించారు. ఈ నెల 22 నుండి 25 వరకు కర్ణాటక రాష్ట్రంలో బెల్లా బెల్గాం లో జరిగే సౌత్ జోన్ అంతర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలలో పాల్గొననున్నాడని తెలియజే సారు.

## గిరిజన గురుకుల విద్యాలయాలలో ప్రవేశాల కొరకు ఆహ్వానం

### -భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్



భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) - గురుకుల పాఠశాలలో( ఎస్సీ, ఎస్టీ,బీసీ,జనరల్) కేజీ టు పీజీ విద్యను అభ్యసించుట కొరకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను బహుజనలలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సైతం ఐదవ తరగతిలో ఇంగ్లీష్ మీడియం లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల విద్యాలయాలలో ప్రవేశం పొందుటకు గాను అర్హత కలిగిన విద్యార్థిని, విద్యార్థుల నుండి (ఆన్లైన్లో )దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. డిసెంబర్18 నుండి 2024 జనవరి 6 వరకు (ఆన్లైన్లో) రూ 100లు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తు తోపాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, అభ్యర్థి సంతకం, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్ పొందుపరచాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ,తేదీ ఉదయం 11-00గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు జిల్లాలోని ఎంపిక చేయబడిన కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ పాఠశాలల్లో ప్రవేశం పొందుటకు కావలసిన పూర్తి సమాచారం కొరకు హెచ్ టిటిపి: టిటిజిసిఈ ,టి.సీజీజీ. గౌట హెచ్ టీటిపిఎస్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ నందు గాని లేదా సమీపంలోని ఏదైనా గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయములను గాని సంప్రదించాలని, దీనికి సంబంధించి గురుకులాల ప్రత్యేకతలు విద్యార్థులకు అందించుచున్న సౌకర్యాలను కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఆరోఓ ప్లాంట్ ప్రారంభించిన సర్పంచ్ పద్మ



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ లోని ఆర్వో ప్లాంటునుసర్పంచ్ బానోత్ పద్మ గురువారం ప్రారంభించారు .అనంతరం ప్లాంట్ స్విచ్ ఆన్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఓసి ప్రభావిత ప్రాంతాలలో సింగరేణి వారు ప్రతి ఒక్క గ్రామ పంచాయతీకి ఆర్వో ప్లాంట్లను ఏర్పాటుచేసి సుద్దమైన జలాలను ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏవి కృష్ణారావు, సెక్రటరీ రఘు, కో ఆప్షన్ జావేద్, వార్డ్ నెంబర్ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు బోదాస్ కనకరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )– అభయ హస్తం మేనిఫెస్టో ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అందజేయాలని. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యు ఎస్ మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్కనుకు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య చందర్ సింఘ్ రాథోడ్ వినతి పత్రం అందజేశారు. ఇటీవల కాలంలో నియమించిన పంచాయతీ సెక్రటరీలను తక్షణమే క్రమబద్ధీకరించి పూర్తి స్థాయి వేతనాలు చెల్లించాలని, అంగన్ వాడీ టీచర్లకు నెలసరి వేతనం రూ 18వేలకు పెంచుతూ ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకోవచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి భూక్య ఈశ్వర్ నాయక్ , డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్మావత్ అరుణ్ , టేకులపల్లి మండల కాంగ్రెసు పార్టీ నాయకులు బాణోత్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యురాలు సుధా కొనకళ్ల ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు పంపిణీ..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు సుధా కొనకళ్ళ ఆధ్వర్యంలో 46 మంది వృద్ధులకు గురువారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి లోని గుడిపాడు సత్యం పేట గ్రామాలలోని పేద వృద్ధ మహిళలకు నూతన సంవత్సర సందర్భంగా చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలోనే వైద్యురాలు సుధా కొనకల్ల మాట్లాడుతూ వృద్ధాప్యం అంటే వయసు మళ్లడం కాదని అది నిలువెత్తు అనుభవానికి నిదర్శనమని వృద్ధాప్యంలో ఉన్న ప్రతి మహిళను తల్లిలా ప్రతి ఒక్కరూ భావించు ఆదరించాలని వారు కోరారు. జన్మనిచ్చిన తల్లి రుణం బిడ్డలు ఎటువంటి సేవ చేసినా తీర్చుకోలేనిదన్నారు. ఈ దిశలోనే నేటి సమాజంలో కన్న తల్లిదండ్రులను అనాధ శరణాలయంలలో వదిలేసి వస్తున్న కన్నబిడ్డలకు కనువిప్పు కావాలని కోరారు. అంతేకాకుండా నూతన సంవత్సరంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

## ముక్కోటికి ముస్తాబైన భద్రాద్రి

–నేడు రామయ్య నది విహారం.

–శనివారం ఉత్తర ద్వారా దర్శనం.

–ముక్కోటి ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – ముక్కోటికి భద్రాద్రి ముస్తాబైంది. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా ఈసారి వేడుకలు తిలకించిడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండటంతో ఏర్పాట్లను కలెక్టర్ ప్రియాంక అల పరిశీలించారు.వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం గోదావరిలో స్వామివారి తెప్పోత్సవం నిర్వహించనున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం తెల్లవారుజామునగరుడవాహనంపై రామచంద్రమూర్తి ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ రెండు ఉత్సవాల కోసం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే విద్యుత్తు దీపాలంకరణ మధ్య భద్రాద్రి రామాలయం దేదీవ్యమానంగా ప్రకాశిస్తోంది.గోదావరి తీరంలో హంసాలంకృత లాంచీకి, ఉత్తరద్వారానికి సైతం దీపాలంకరణ చేయడంతో సరికొత్త అందంతో భక్తులకు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే భద్రాద్రి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, డాక్టర్ వినీత్ ఎస్పీ, భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్, దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి, ఆర్డిఓ మంగిలాల్ ఏర్పాట్లను పరివేక్షించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఇటీవల కొలువుదీరడంతో భారీగా మంత్రులు ,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయవిభాగము ,సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 13న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రారంభంగా శుక్రవారం ఉదయం తిరుమల అల్వార్ పరమ పదోవత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి గోదావరిలో తెప్పోత్సవం నిర్వహించ ఉండడంతో పగల్పపత్తు ఉత్సవాలు పరి సమాప్తం కానున్నాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శనివారం తెల్లవారుజామున స్వామి వారు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శీఘ్ర దర్శనం అదనపు ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేశారు. వసతి సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు.

## పోదేం వీరయ్య ఎమ్మెల్సీ కోటాలో మంత్రిని చేయాలి

**– మచ్చలేని నాయకుడు పోదేం**

**– పినపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – మాజీ ఎమ్మెల్యే పోదేం వీరయ్య ఎమ్మెల్సీ కోటాలో మంత్రిని చేయాలని పినపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథంకోరారు. గురువారం మండలపరిధిలోని జానంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసి, మచ్చలేని నాయకుడిగా రాజకీయ భీష్మునిగా పేరుపొందిన పోదేం వీరయ్యకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య 2018 ముందస్తు ఎన్నికల్లో పదిహేను రోజుల్లోనే పదిహేనువేల మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారన్నారు. 2023 ఎన్నికల్లో సొంత పార్టీ నాయకుల వెన్నుపోటు వల్ల ఆయన ఓటమి చెందారన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం నిరంతరం పనిచేసిన పోరాట యోధుడు వీరయ్య అని కొనియాడారు. గత ప్రభుత్వం కోట్ల రూపాయలు ఎర చూపిన , వీరయ్యను మభ్య పెట్టేందుకు ప్రయత్నించినప్పటికీ, ఎవరికి లొంగకుండా నమ్ముకున్న పార్టీ కోసమే నిలబడిన మహోన్నతుడని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె మదర్ సాహెబ్, కార్యదర్శి జక్కా వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, జరుపుల రాము పాల్గొన్నారు.



## సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జీఎం బసవయ్య



కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో డిసెంబర్ 23 వ తేదీన నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లను గురువారం జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.బసవయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా అయన ప్రధాన వేడుకల వేదిక, వివిధ విభాగాల వారు ఏర్పాటు చేసే స్టాల్స్ ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిధులకు, సింగరేణీయులకు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.బసవయ్య , ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, సూపర్ బజార్ ఎండి సామ్యూల్ సుధాకర్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, డిజిఎం(ఈ%డ%ఎం) మెయిన్ వర్క్ షాప్ రాజీవ్ కుమార్, డివై.పిఎం బి.సుశీల్, డివై.ఎస్ఈ (సివిల్) రవి కుమార్, సీనియర్ పిఓ జికే.కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ప్రపంచ దివ్యంగుల దినోత్సవ సందర్భంగా లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు.హేమచంద్రాపురం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం, లక్ష్మీదేవిపల్లి మండలం విద్యాశాఖ నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందిరానగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం,ఎం. జ్యోతి రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్, భద్రాద్రి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు లోగాని శ్రీనివాస్, మహమ్మద్ ఖాసిం, దివ్యాంగుల జేఏసీ చైర్మన్ గుండపునేని సతీష్, విద్యా కమిటీ చైర్మన్ ఎస్డి చాంద్ పాషా, ఫిజియోథెరపిస్ట్ రూతమ్మ, టీచర్లు శౌరి ఇన్నయ్య, షాజియా తబ్సుమ్,భవిత సెంటర్ టీచర్స్ జానకి, స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు కళ్యాణి,స్రవంతి, స్వప్న, సునంద, కృష్ణకుమారి, సత్యనారాయణ, గౌస్, ఉమా, దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, దివ్యాంగులకు నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. దివ్యాంగ పిల్లలకు ఐదవ తరగతి విద్యార్థులు కూడా దివ్యాంగ పిల్లలకు తమ తోచిన విధంగా బహుమతుల రూపంలో సహకరించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు ఆటపాటలతో అలరించారు.



సూర్య
శుక్రవారం 22 డిసెంబర్ 2023

## పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు




మధిర: సూర్య (మేజర్ న్యూస్)
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరియు కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోటా రాంబాబు గురువారం మధిర మరియు మండల పరిధిలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. మొదటిగా స్థానిక రెడ్డి గార్డెన్స్ నందు జరిగిన కొత్తపల్లి గురుప్రసాద్ కుమారుడు ఉదయ్ కిరణ్, శ్రీవల్లి ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న సగ్గుర్తి రామారావు కుమారుడు సాయిరాం, రమ్య ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండలం పరిధిలోని వంగవీడు గ్రామంలో ఇటీవలే అకాల మరణం పొందిన బొగ్గుల ఉద్దండురెడ్డి దశధిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, కర్నాటి రామారావు, ఐలూరి జనార్ధన్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి, నిడమనూరు వంశీ, బొబ్బిల్లపాటి బాబురావు, పాల్గొన్నారు.

## మాథ్స్ ఎగ్జిబిషన్ ఏ త్రివేణి




ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ జరిగింది. డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో జరుగుతున్న మ్యాచ్ ఫెస్ట్ లో భాగంగా ఈరోజు మాస్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన అనేక రకాలైన వర్కింగ్ మోడల్స్ ని ప్రదర్శించారు పైథాగర సిద్ధాంతాన్ని వివరిస్తూ వర్గములను వర్గమూలాలను ఘన దీర్ఘ కణాల యొక్క మూలాలు వివరణలతో కూడిన వివిధ రకాలైన వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థిని విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది 350 పైగా విద్యార్థులు ఈ గణిత శాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు రజనీకాంత్ రాగూర్లుగా వ్యవహరించి విద్యార్థులు చేసిన ప్రాజెక్టులపై పలు సూచనలు చేశారు ఈ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూలమని విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే అద్భుతమైన శాస్త్రమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణిలో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు ఎల్లప్పుడూ పదును పెడుతూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మల్లు నందిని






ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-
డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని గురువారం ఎరుపాలెం చర్చిలో ప్రార్ధనలో పాల్గొని కేక్ కట్ చేశారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పాస్టర్ డానియల్ ఎలీషా ఆధ్వర్యంలో ప్రార్ధన లు నిర్వహించారు. అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు కుటుంబ సమేతంగా సుఖ సంతోషాలతో సిరి సంపదలతో జీవించి ఏసుక్రీస్తును ప్రార్థించాలని అన్నారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి,ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, మండల నాయకులు కంచర్ల.వెంకట నరసయ్య, సూరం శెట్టి భాస్కరరావు, ఇస్మాయిల్,దూపుకుంట్ల పుల్లారావు, మల్లెల లక్ష్మణరావు, నన్నపనేని రామారావు ,అనుమోలకృష్ణారావు, వెంకటనారాయణ, దేవరకొండ శ్రీనివాసరావు, రాజీవ్ గాంధీ,బోస్, ఆకులు నాగేశ్వరరావు, కంచర్ల వెంకట నరసయ్య, దేవరకొండ రాజీవ్ గాంధీ,యన్నం పిచ్చిరెడ్డి, జానకి శివ, ఎస్.కె సల్మా, వేమిరెడ్డి త్రివేణి, వేమిరెడ్డి నవ్య,జి. బాబురావు, ఎస్.కె సాభాష వేమిరెడ్డి వెంకటరెడ్డి,తల్లపురెడ్డి రామిరెడ్డి, ఆటో శీను, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, ఆడపిల్లల రక్షణ, భద్రతా, సాధికారత లక్ష్యం

### -మహిళలపై జరుగుతున్న అరాచకాలపై అవగాహనా సదస్సు







ఖమ్మం సూర్య మేజర్ న్యూస్
ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సంక్షేమ అధికారి సుమ ఆధ్వర్యం లో జిల్లా సాధికారత కేంద్రం సభ్యులు, సఖి సిబ్బంది లింగ వివక్షత ను అంతం చేయడానికి మహిళలు, ఆడపిల్లలు రక్షణ, భద్రతా, సాధికారత, మహిళల పై జరుగుతున్న హింసను వ్యతిరేకించడానికి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎచ్ఈడబ్ల్యూ సిబ్బంది మాట్లాడుతూ మహిళల రక్షణ, భద్రథ మరియు సాధికారత కు సంబంధించిన చట్టాలు , పధకాలు , సెవలు, అత్యవసర హెల్ప్ లైన్ న%శీ%బర్లు, బెటీ బచావో బెటి పడావో అనే నినాదానికి మనందరం మన వంతు బాధ్యత గా ఆడ పిల్లలను కాపాడాలి, చదివించాలి అలాగే స్థిరమైన రేపటి కోసం మనమంతా లింగ సమానత్వం పాటించాలని, ఆడ పిల్లలను రక్షించడం మరియు చదివించడం కొరకు మనందరం కలిసి పని చేయాలని. మహిళలు, పిల్లలకు సంబంధించిన అన్ని రకాల హెల్ప్ లైన్ నెంబర్లు (1098,181,100,112,1930) సైబర్ క్రైమ్ అవగాహన కూడా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిఎచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్టు ఎస్.డి సమ్రీన్, పగిడిపల్లి ప్రమీల, కుమ్మరి సతీష్ ,వేపకుంట్ల హై స్కూల్ హెడ్ మాస్టర్, పాఠశాల సిబ్బంది అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏ.పి ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు వైయస్ జగన్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని రింగ్ సెంటర్లో గురువారం ఘనంగా నిర్వహించారు. జగన్ జన్మదిన కేక్ ను టెక్స్ మో రెడ్డి,కమల్ పాషాలు కట్ చేసి జగన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో జక్కంపూడి మారేష్,సందీప్ గౌడ్,తమ్మిశెట్టి గణేష్,మణి,అయ్యప్ప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ఇమ్మానియేల్ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన సెమి క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

**-యావత్ క్రైస్తవ సమాజానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**- శాంతినగర్ ఐ బీ సీ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు**

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న : కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, స్పీకర్ ,పాస్టర్ ఫిలిప్**

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (21) :**

శాంతినగర్ లోని ఇమ్మానియేల్ బాప్టిస్ట్ చర్చి (ఐబిసి) లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని కేక్ కట్ చేసి యావత్ క్రైస్తవ సమాజానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతినగర్ సంఘ నాయకులు సండ్ర ని దుశాలువాలతో ఘనంగా సత్కరించారు. తరువాత వేరు వేరుగా కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, స్పీకర్ పాస్టర్ ఫిలిప్, ఏఐసిసి రాష్ట్ర నాయకులు పాస్టర్ లు పి. ఏనోష్ కుమార్, గౌడిపేరు క్రిష్టాఫర్, చర్చి పాస్టర్ గౌడిపేరు జీవన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ , బాప్టిస్ట్ చర్చి గత పాస్టర్ కీర్తిశేషులు గౌడిపెరు జర్మిబాబు మాకు అత్యంత ఆత్మీయులని, గతంలో సంఘంలో వారు చేసిన పరిచర్యలు ఎంతో స్ఫూర్తి దాయకమని కీర్తిస్తూ గుర్తుచేసుకున్నారు. యావత్ సమాజం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండుగ క్రిస్మస్ అని అన్నారు. రాబోవు క్రిస్మస్ పర్వదినం క్రైస్తవ సమాజంలోని కుటుంబాల్లో శాంతి సౌభాగ్యాలు కలుగజేయాలని కాంక్షిస్తూ , క్రిస్మస్ శుభకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్లు టి. సంజీవరావు, దర్నాసి బాలరాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు స్వామి, సీనియర్ నాయకులు డాక్టర్






లక్కినేని రఘు, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ , సండ్ర అభిమాని కొరకొప్పు ప్రసాద్, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి , మాజీ ఎంపిటిసి ఖమ్మంపాటి పుల్లారావు, బొల్లేపోగు జాన్సన్, వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి స్వరూప రమేష్ , యంగల వెంకటేశ్వర్లు, పెంటయ్య, ఖమ్మంపాటి బాబురావు, నాగేశ్వర రావు, అప్పారావు , రమేష్, ప్రకాష్, మోదుగు రమేష్, రావూరి యోహాన్, మాతిపోగు రాము, కంచపోగు సురేష్, ఐబీసీ యూత్ , శాంతి నగర్ కాలనీ సంఘస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈర్యానాయక్‌కు నివాళ్లు అర్పించిన నాయకులు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి (కారేపల్లి డిసెంబర్ 21) మండలంలోని గాదెపాడు సర్పంచ్ కేలోత్ స్వప్న సూర్య కుమార్ మామ ఈర్యానా యక్ కు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళ్లు అర్పించారు. ఈర్యానాయక్ సంస్మరణ కార్యక్రమంలో గురువారం జరిగింది. ఈకార్యక్రమానికి ఈర్యానాయక్ చిత్రపటానికి వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు నివాళ్లు అర్పించారు. సంస్మరణ కార్యక్రమానికి సోసైటీ డ్కెరక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, బానోత్ రాంచందర్, గుగులోత్ రాము, వాంకుడోత్ గాంధీ, బానోత్ రూప్లానాయక్, బోడా సేట్రాం,నాయకులు తోటకూరి రాంబాబు, కడియాల సుధాకర్, పొట్లకాయల వెంకటేశ్వర్లు జానీ, షబ్బీర్‌లు హాజరై ఈర్యా చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళ్లు అర్పించారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హొటళ్లు

**-విచ్చలవిడిగా వెలుస్తున్న ఫాస్ట్ ఫుడ్,బిర్యానీ పాయింట్లు**

**-నాసిరిక వస్తువులు- అపరిశుభ్రం వంటకాలు**

**-ఆస్పత్రుల పాలవుతున్న ప్రజలు**

**-పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

కాసుల కక్కుర్తి మనిషిని నీచంగా మారుస్తుంది. పక్కనోడు ఏమైపోతే మాకేం .. మేం బతికితే చాలు అన్నట్టు జనాలను తయారు చేస్తుంది. డబ్బు కోసం ఎంత దారుణానికైనా ఒడిగడుతున్న నీచులు కొందరు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.రుచికోసం ఆహారంలో నిషేధిత రంగులు, రసాయనాలను కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రిస్టమస్,న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలు వెంట వెంటనే ఉండటంతో ప్రజల ఆరోగ్యంతో పని లేకుండా తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం ఉన్న వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. మండలంలోనే కాకుండా జిల్లాలో ఊరికి ఒక బిర్యానీ పాయింట్లు,వీధికి ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు వెలుస్తున్నాయి. నిబంధనల ప్రకారం హొటల్స్ గాని,బిర్యానీ పాయింట్ గాని,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ గానీ నిర్వహించాలంటే సంబంధిత శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి.ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఈ లైసెన్స్ లేకపోతే తనిఖీలలో దొరికినప్పుడు సెక్షన్ 63 ప్రకారం ఫుడ్ సేఫ్టీ కమిషన్ ద్వారా క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు.

నేరం రుజువైతే ఆరు నెలలు జైలు శిక్షతోపాటు ఐదు లక్షల జరిమానా కూడా ఉంటుంది. ఇటువంటి కఠిన శిక్షలు చట్టంలో ఉన్న,మండలంలో పర్యవేక్షణలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం వ్యవహరించటం వలన డబ్బు సంపాదనే ప్రధానంగా నడుస్తున్న హొటల్స్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్, బిర్యాని పాయింట్ల వ్యాపారం మూడు పూవులు,ఆరు కాయలుగా సాగుతుందని మండల ప్రజలు అంటున్నారు. మండలంలోని కొన్ని హొటల్స్ లో మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిజ్లో ఉంచి, మరుసటి రోజు వేడి చేసి వడ్డించడమే కాకుండా,పరిశుభ్రత అసలు పాటించకుండా,నాసిరికం సరుకులు, కూరగాయలు,కల్తీ నూనె వాడి ప్రజలను ఆసుపత్రులు పాలు చేస్తున్నారని ప్రజలు తమ గోడును ఎవరికి చెప్పాలో అర్థం కాక మదన పడుతున్నారని అంటున్నారు.ఈ తతంగమంతా చూసి ఎవరైనా ముందుకొచ్చి సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే కొంత మంది అధికారులు లైసెన్స్ మంజూరు చేయటం దగ్గర నుంచి శాంపిల్స్ తీసే విషయం వరకు మామూళ్లు దండుకొని వెళ్ళిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కనీసం కొంతమంది వ్యాపారస్తులకి అయితే కల్తీ ఆహారంపై పర్యవేక్షణకు ఒక శాఖ ఉంటుందన్న విషయం కూడా తెలియని పరిస్థితి నెలకొందని మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటినుంచైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ తమ జేబులు నింపుకుంటున్న వ్యాపారులపై కొరడా ఝులుపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పై నమ్మకాన్ని పెంచాలి

## - జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్





**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ నేలకొండపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు పరిశీలించారు. అటెండెంట్ వెయిటింగ్ హాల్, శవ పరీక్షా కేంద్రాలను వాడుకలోకి తేవాలన్నారు. రోజువారి ఓపి ఎంత మంది వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ రక్త పరీక్షలు చేస్తున్నది, రిపోర్టులు ఇస్తున్నది అడిగి తెలుసుకున్నారు. వార్డులు పరిశీలించారు. 24 గ్రామాల ప్రజలు ఆసుపత్రికి వస్తారని, ఆసుపత్రిని బలోపేతం చేయనున్నట్లు ఆయన అన్నారు. 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రస్తుతం ఒక రెగ్యులర్ వైద్యాధికారి ఉండగా, మరోకరు అవుట్ సోర్సింగ్ ఉన్నారని, త్వరలో అదనంగా ఇద్దరు డాక్టర్లను ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ప్రసవాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీడుకోవాలని ఆయన అన్నారు.అంతకుముందు కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, మన ఊరు- మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనుల పురోగతిని తనిఖీలు చేశారు. రూ. 37 లక్షల విద్యాశాఖ నిధులు, రూ. 30 లక్షల ఉపాధి హామీ నిధులతో మరమ్మత్తులు, ప్రహారిగోడ, కిచెన్ షేడ్, త్రాగునీటి పనులు, టాయిలెట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. మిగులు పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించార. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ రాములు, ఎంపిడిఓ జమలా రెడ్డి, తహసీల్దార్ అనురాధ, అధికారులు తదితరులు ఉన్నారు.

# పుట్టినింటిని విస్మరించటం శోషనీయం

## –సింగరేణిలో వేడుకలు జరిపి అభివృద్ధి చేయాలి మాజీ ఎమ్మెల్యే




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 21) పుట్టినిల్లైనా సింగరేణి(కారేపల్లి) గ్రామాన్ని సింగరేణి కాలరీస్ సంస్థ అధికారులు విస్మరించటం శోషనీయమని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు.మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ గురువారం కారేపల్లి మండలంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈసందర్బంగా కారేపల్లి లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బగ్గుగనుల పుట్టినిల్లు సింగరేణి గ్రామమని,గ్రామ అభివృద్ధికి తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సింగరేణి కాలరీస్ సంస్థ అధికారులతో మాట్లాడి సీఎస్ఆర్ రూ.50 లక్షలు నిధులు తెవటంతో పాటు అవిర్భావ వేడుకలు జరిగేలా కృషి చేశానన్నారు. పుట్టినింటినిమరవకుండా అభివృద్ధి, అవిర్భావ వేడుకలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్,మాజీ రైతు బంధు కన్వీనర్ హన్మకొండ రమేష్, బీఆర్ఎస్ నాయుకలు ఎస్‌కె.గౌసుద్దీన్, ముక్తి కోటేశ్వరరావు,భూక్యా చందు, జూంకీలాల్,బొల్లి అప్పారావు పాల్గొన్నారు.

# కారుణ్య ప్రార్ధన మందిరంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బనిగండ్ల పాడు గ్రామంలో కారుణ్య ప్రార్థనా మందిరంలో గురువారం కారుణ్య చారి టబుల్ ట్రస్ట్, ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ ఎం సైమన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెవరెండ్ ఎం శామ్యూల్ ప్రసాద్ పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని ప్రజలకు అందిం చారు.అనంతరం 50 మంది పేద వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. చిన్నారులకు క్రిస్మస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కపుడి జ్యోతి, గుంటక వేణు, రోశిరెడ్డి, శీలం రమాదేవి,కొరివి లక్ష్మి.

# దీక్ష చేపట్టిన సాయి మాల దారణ బాబాలు

## – భిక్షాటన చేసిన సాయిబాబాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సాయి మాల ధారణ బాబాలు గురువారం నగర పిక్షాటన చేపట్టారు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలోని షిరిడి సాయిబాబా పెనుబల్లి సాయి పీఠం ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో సాయిబాబా మాల ధారణలతో మండల దీక్షను ఆచరిస్తారు. అలాగే ఈ కార్తీకమాసంలో చేపట్టిన దీక్ష 37వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా మండల దీక్షలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బిక్షాటన చేపట్టారు. పెనుబల్లి సాయి పీఠం గురు సాయి గోదా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలం రోజులు సాయి మాలలు ధరించి దీక్షపూని షిరిడి సాయి బాబా ఆలయంలో జరిగే విధంగా నాలుగు హారతులను సాయినాధునికి ఇచ్చి సాయి కీర్తనలు భజనలు చేసి మహా ప్రసాదం, దీప దూప నైవేద్యాలు సాయినాధునికి సమర్పించి సాయి పీఠంలో సాయిబాబాను అంతఃకరణ శుద్ధితో పూజలు నిర్వహిస్తారు. ఈనెల 25వ తేదీన దుని కట్టు మహొత్సవం గావించి దత్త జయంతి రోజుకి షిరిడి చేరుకొని శిరిడి సాయినాధునికి దునికట్టు సమర్పించి దీక్షను పరిపూర్ణంగా ముగిస్తామని గురు సాయి గోదా శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కెర గోపాలరెడ్డి సాయి, పులిచెర్ల నరసింహారావు సాయి, మరీదు గోపి సాయి, సాయిబాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షపాతి సి.ఐ.టి.యూ

## – బొగ్గు గని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కళ్యాణం వెంకటేశ్వరరావు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి



**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 27 న జరగనున్న సింగరేణి కార్మికుల ఎన్నికల లో కార్మికుల పక్షపాతి సి.ఐ.టీ.యూ అను బంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ పోటీ చేస్తుందని, ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి పోరాడే సంఘాన్ని గెలిపించాలని కోరారు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు. గురువారం పట్టణంలోని సింగరేణి కార్మికుల నివాస ప్రాంతమైన పి.వి.నరసిం హారావు సెంటినరీ కాలనీలో గడప, గడపకు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు.సీఐటీయూ ను గెలిపిస్తే 12 రకాల సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు.గోడ ప్రతులను అంటించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నేతలు చలమాల విఠల్ రావు,మల్లూరు చంద్రశేఖర్,కొలికపోగు సర్వేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నేత జాజి రి శ్రీనివాస్,సింగరేణి సత్తుపల్లి పిట్ కార్యదర్శి ఆర్.రమణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాబా మందిరానికిఐదు లక్షల చెక్కు వితరణ



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):**

శ్రీ షిరిడి సాయిబాబా మందిరానికి 5 లక్షల విలువ చేసే చెక్కులను వితరణగా అందజేశారు. మండల కేంద్రంలోని సాయి బాబా మందిరంలో అన్నదాన కార్యక్రమానికి తెలంగాణ గురుకుల విద్యాలయం విశ్రాంత ప్రిన్సిపాల్ స్వర్గీయ ఎం సత్యనారాయణ మూర్తి జ్ఞాపకార్థం ఆయన సతీమణి వరలక్ష్మి రూ 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఆ చెక్కును ఆలయ చైర్మన్ అవుల నర్సయ్యకు అందించారు ఐదు లక్షలు డిపాజిట్ చేసి వాటి ద్వారా వచ్చే వడ్డీతో ప్రతినెల మొదటి గురువారం భక్తులకు అన్నదానం చేసే విధంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కిరణ్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు





**మధిర: సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ గురువారం పలు శుభకార్యాలు పాల్గొన్నారు.మొదటిగా మధిర బంజారా కాలనీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపం లో జరుగుతున్న నాగులంచ రామారావు కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆనంతరం రెడ్డి గార్డెన్స్ లో జరుగుతున్న జిలుగుమాడు కు చెందిన కిరణ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# వృద్దులకు తోడుగా ఉందాం

## – వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన సుదా



**సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్**

క్రిస్మస్ ,నూతన సంవత్సర పర్వదినాలను పురస్కరించుకుని సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని సత్తుపల్లి, గుడిపాడులో గల 26 మంది, మండల పరిధిలోని సత్తెంపేటలోని 20 మంది మహిళలకు సుమారు 46 చీరలను సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ సుధా కొనకళ్ళ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సనాతన ఆయుర్వేద వైద్యురాలు డా. కొనకళ్ళ సుధారాణి మాట్లాడుతూ వృద్ధులను ఆదరించాలని సూచించారు.వృద్ధాప్యం అంటే వయస్సు మళ్ళడం కాదని, అది నిలువెత్తు అనుభవమని ఆమె పేర్కొన్నారు. వృద్ధులను చీత్కరించుకోకూడదని, అది వారిలో ఆత్మ న్యూనతకు దారి తీస్తుందని ఆమె అన్నారు. నూతన సంవత్సరం,క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు..

# వామ్మో... వానరాలు

**కోతుల బీభత్సంతో జనం బెంబేలు**
**ఇళ్లలోకి చొరబడి వృద్ధులు, చిన్నారులపై దాడులు**
**కోతుల బెడదతో రైతులు ఆందోళన**
**పట్టింపులేని అధికార యంత్రాంగం**
**ఇప్పటికైనా పట్టించుకోవాలని ప్రజల గగ్గోలు**





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** వనాల్లో ఉండాల్సిన వానరాలు జనావాసాల్లోకి చేరి గుంపులు గుంపులుగా తిరుగుతూ నిత్యం ప్రజలపై దాడులు చేస్తున్నాయి. మండల కేంద్రమైన బోనకల్ లో నిత్యం కోతుల బెడద రోజురోజుకి పెరుగుతోంది .బోనకల్ తో పాటు గ్రామాల్లో ఎక్కడ చూసినా కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడి చేస్తున్నాయి ఇల్లు, దుకాణాల్లో తినుబండారాలు, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. కాయగూరలు, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి, కోతుల భయంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కిరాణా షాపులు, కూరగాయలు, పండ్ల దుకాణదారులు కోతలు బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పప్పు దినుసులు ఇతర ఆహార పదార్థాలను సైతం కోతులు వదలడం లేదు.ఇళ్లలో ఉన్న జామ,మామిడి, ఇతర పండ్ల చెట్లను, కూరగాయల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి.

**బెంబేలెత్తుతున్న ప్రజలు:**

కోతుల బెడదతో పాటు వాటి బీభత్సం రోజురోజుకు ఎక్కువ అవుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇళ్లలోకి చొరబడి వృద్ధులు, మహిళలు చిన్నారులపై దాడులు చేసి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమి ప్రయత్నంలో ఎదురు తిరిగి దాడి చేసి గాయపరుస్తున్నాయి. చాలామంది కోతుల దాడిలో గాయపడి ఆసుపత్రిలో చుట్టూ తిరుగుతున్నారు. నిత్యం కోతులు బీభత్సం సృష్టించి ప్రజలపై దాడులు చేసి ఆస్పత్రులు పాలవుతున్న కోతుల నియంత్రణకు అధికారుల ఎందుకు చర్యలకు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు సంబంధిత అధికారులు తీరుపై ఆగ్రహిస్తున్నారు. కోతుల బంధించి వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల బారి నుండి రక్షించాలని పలువురు కోరుతున్నారు.

**కోతుల బెడదతో రైతుల ఆవేదన:**

రైతులు పొలాల వద్ద ఏ పంట వేసిన కోతులు నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం కోతులను పట్టించి దట్టమైన అటవీ ప్రాంతానికి తరలించేలా చర్యలు చేపట్టి తమను ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు.

**కోతుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

రాష్ట్రంలో మూడోసారి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏర్పాటు అయిన నూతన ప్రభుత్వం తమ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా జిల్లా కేంద్రాలలో కూతుర సంరక్షణ కేంద్రాల ఏర్పాటు చేస్తామని ప్రకటించారు తదనుగుణంగా ప్రభుత్వం తక్షణమే జిల్లా కేంద్రంలో కోతుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి కోతులను పట్టించి సంరక్షణ కేంద్రాలకు తరలించి వాటి బారి నుండి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు

## క్రిస్మస్ పండగ సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబైన దేవాలయాలు



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్:- మండల పరిధిలోని అన్ని దేవాలయాలలో క్రిస్మస్ పండగ సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. బనిగండ్లపాడు గ్రామంలో ఆర్సీఎం చర్చి ను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా బనిగండ్లపాడు విచారణ గురువులు ఫాదర్ ఆంథోనీ మాట్లాడుతూ ఏసుప్రభు ఏరోసలేయం దేశంలో పశువుల పాకలో జన్మించిన సర్వోన్నతుడై ఈ లోకంలో ఉన్న పాప విమోచనం కోసం అవతరించి, లోక రక్షకుడుగా అవతారం ఎత్తిన గొప్ప దేవుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. తోటి వారిని ప్రేమించి ఉన్నదాంట్లోనే పేదవారికి సహాయం చేస్తూ మనుషుల మధ్య ప్రేమానురాగాలు కలిగి సుఖసంతోషాలతో పిల్లాపాపలతో సంతోషంగా జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

### మధిర మండల తాసిల్దార్ వెంకటేశ్వరరావు

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

వచ్చే ఏడాది జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా ఓటర్ లిస్టులో నమోదు చేయాలని మధిర తాసిల్దార్ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక టీవీఎం పాఠశాల నందు మండల పరిధిలోని బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ 2024 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఫామ్ -6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలని అలాగే చనిపోయిన వారిని ఫామ్- 7 ద్వారా డిలీట్ చేయాలని మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే ఫామ్-8 ద్వారా సరిచేసుకోవాలని తెలియజేశారు. ఈ ఓటర్ నమోదు కార్యక్రమం ఈనెల 20 తేదీ నుండి జనవరి 5,2024 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి బూత్ లెవల్లో బూత్ ఆఫీసర్లు అందరినీ అవగాహన పరుస్తూ, పటిష్టమైన ఎలక్టోరల్ రోల్ ను సిద్ధం చేయాలని ఆదేశించారు.డి.టి రాజేష్ మాట్లాడుతూ బూత్ లెవెల్లో ఎవరూ కూడా 18 సంవత్సరాలు నిండి ఓటరుగా అప్లై చేయకుండామిగిలిపోకూడదని మరియు విదేశాలలో ఉండి ఓటరుగా ఫామ్-6%ూ% ద్వారా అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. ఎలక్షన్ డి.టి డేవిడ్ కరుణాకర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న అన్ని అంశాలను15 రోజులలో తప్పక అమలు జరిగేలా చూడాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్.ఐ జైకృష్ణ మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.





## క్రిస్మస్ పండగ సందర్భంగా చీరల పంపిణీ చేసిన విచారణ గురువులు ఫాదర్ ఆంథోనీ.



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో ఉన్న ఆర్సీఎం చర్చ్ విచారణ గురువులు ఫాదర్ అంతోని ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ పండగ సందర్భంగా 200 మంది పేద క్రైస్తవ సోదరులకు చీరలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి క్రీస్తు చూపిన శాంతి మార్గం ఆచరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటాన్స్ సుపియర్ సిస్టర్ పుష్ప,ప్రిన్సిపల్ సిస్టర్ ఫాతిమా,సంఘ పెద్దలు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఆళ్ళకుంట

**కల్లూరు డిసెంబర్21(సూర్య న్యూస్)**

మండల పరిధి తూర్పు లోకవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాదకృష్ణ మామ వాకదాని వెంకయ్య గత కొద్దిరోజులక్రింద మరణించగా గురువారం జరిగిన దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఎనుముల రాముయాధవ్,నల్లగట్ల పుల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ




బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): విద్య కాషాయికరణకు, విద్యార్థి వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, జనవరి 12 న పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం-(ఎన్ఈపీ-2020) పూర్తిగా విద్యా విధానాన్ని నిర్వీర్యం చేసే విధంగా, విద్య కాషాయికరణ చేసే విధంగా ఉందని, తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణకి విద్యాసంస్థలను కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో జనవరి 12న ఛలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె నాగుల్ మీరా, యంగల ఉజ్వల్, నాయకులు గిరి, సుధాకర్,సాయి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ' పుట్టినరోజు న" నిత్యవసర సరుకులు అందజేత



## -అభాగ్యులకు అనాధలకు అండగా ఉందాం
## -మాదినేని సునీతప్రసాద్

వైరాసూర్యమేజర్ న్యూస్ః

సమాజంలో ప్రతి ఒక్కరూ అభాగ్యులకు అనాధలకు అండగా ఉండాలని .5 వార్డు కౌన్సిలర్ రీజియన్ మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత అన్నారు వైరా లోని 13 వార్డులో స్థానిక గర్ల్స్ హాస్టల్ నందు నివాసముంటున్న తల్లి తండ్రి తాత లేనటువంటి దివ్యాంగురాలు అయినా గాజుల రూతు అమ్మమ్మ దగ్గర నివాసం ఉంటూ జీవనం సాగిస్తూ ఉంది ఆర్థిక పరిస్థితి అంతగా లేనటువంటి కుటుంబ విషయం తెలుసుకొని మాదినేని సునీత తన పుట్టినరోజు సందర్భంగా నిరుపేద దివ్యాంగు రాలికి 5000 రూపాయల విలువైన నిత్యవసర సరుకులు నెలవారి బియ్యం అందించి ఆమె దాతృత్వం చాటుకున్నారు. అనంతరం సునీత మాట్లాడు తూ మానవసేవే మాధవ సేవ అని సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభాగ్యులకు అండగా ఉండి అదు కోవాలని తెలిపారు చేయూత అందించినప్పుడే తృప్తి కలుగుతుందని సేవలందించడానికి సరైన మార్గం నిస్వార్థ సేవలను అందించడంలో సరైన మార్గం లయన్స్ క్లబ్ మాత్రమేనని సునీత అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నామని వారి అవసరాలు తీర్చడం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో జోన్ రీజియన్ జిల్లాలోని క్లబ్ ముందంజలో ఉందని ఆమె అన్నారు. అనేక కార్యక్రమాలు చేపట్టిన క్లబ్బు కార్యవర్గాన్ని ఆమె అభినందించారు. అనంతరం వైస్ డిస్టిక్ గవర్నర్2 నంబూరు మధుసూదన్ రావు గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ మాదినేని సునీత భవిష్యత్ లో మరెన్నో పదవులు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని తన పుట్టినరోజున నిరుపేద కు నిత్య వసర సరుకులు అందించడం పట్లవారు అభినందించారు. ఈ కార్యక్రమం లో పెనుగొండ ఉపేందర్ రావ్ స్వచ్ఛంద సేవకురాలు మాదినేని నాగరాణి కాటేపల్లి రామకృష్ణ కల్ల సురేష్ మాదినేని లక్ష్మణరావు గాజుల పద్మ సైదులు తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. పుట్టినరోజున శుభాకాంక్షలు తెలియచేసిన క్లబ్ సభ్యులు అందరికి సునీత కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ షాక్‌తో వరి కోత యంత్రం డ్రైవర్‌కి గాయాలు

వైరాసూర్యమేజర్ న్యూస్ః



వైరా మండలంపరిధి లింగన్నపాలెం గ్రామంలో వరి కోత యంత్రానికి విద్యు త్ కేబుల్ వైరు తగిలి వరి కోత యంత్రం డ్రైవర్ కు గాయాలయ్యాయి లింగన్నపాలెం గ్రామంలో రైతులు సాగుచేసిన వరి పంటను కోత కోసేందుకు వెళ్తుండగా గ్రామ సమీపంలో వరి కోత యంత్రానికి విద్యుత్ వైరు తగలడంతో ప్రమాదవశాత్తు విద్యు త్ షాక్ తగిలి తమిళనాడు రాష్ట్రానికి చెందిన ధర్మదూరి కార్తికేయ అనే డ్రైవర్ కు గాయాలయి అపస్మారపు స్థితిలో పడిపోవడంతో లింగన్నపాలెం గ్రామానికి చెందిన చంగల పరశురాము వెంటనే కారులో వైరా లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యసికిత్సలు అందిస్తున్నారు దీంతో స్థానికులు తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

# ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డికి శుభాకాంక్షలు

## -తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు కంపెనీ నాయకత్వం

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

డిసెంబర్ 21 ఖమ్మం నగరం వరంగల్ విద్యుత్ భవన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు అనుబంధ కంపెనీ కమిటీ తమ అభినందనలు తెలియజేసింది. ఈ సందర్భంగా వారికి సంపూర్ణంగా సహకరిస్తామని తెలియజేస్తూ కంపెనీ పరిధిలో ఉన్న పలు సమస్యలను పరిష్కారం చేయాలని కోరడం జరిగింది సమస్యలు పరిష్కారంలో యూనియన్ సహకారం అందించనుందని తెలియజేసింది ఎప్పుడైనా మీ సమస్యలు వినడానికి యాజమాన్యం సిద్ధమని వారు తెలియజేయడం జరిగింది. సిఎండీ ని వివిధ జిల్లాల ప్రతినిధులు కంపెనీ నాయకత్వం కలిసి పూల బొకే అందజేయడం జరిగింది వీరిలో అధ్యక్షులు. ఆంజనేయులు కార్యదర్శి ఎం .ప్రసాద్, గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరాజు,



గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి, కంపెనీ నాయకులు, కొలగాని రమేష్, శ్రీనివాస్, పూర్ణ, వెంకటేశ్వరరావు కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, పూర్ణ, వర్మ, గంట శీను, గణేష్, తిరుపతి, రామచంద్ర ,అనిల్ సీతారాములు, శివ, ఉన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న బోడేపూడి రాజా

## -చనిపోయిన కుటుంబానికి క్వింటా బియ్యం వితరణ

రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్



డిసెంబర్ 21 రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఇటీ వల చనిపోయిన దశరథ సీతారా ములు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సూచినల మేరకు ఆ కుటుంబానికి క్వింటా బియ్యం బోడేపూడి రాజా అంది ంచారు ఆ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుం టామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చిమ్మపూడి గ్రామశాఖ అధ్యక్షులు జోనేబోయిన పాపయ్య, కోటేర్ నర్సిరెడ్డి, యలమరెడ్డి వెంకటరెడ్డి, సిపిఐ కార్యదర్శి పొద్దుటూరి వెంకటరెడ్డి కనతాల వెంకన్న సూరంశెట్టి ఉపేందర్, మురళీకృష్ణ,తూము సత్యనారాయణ, పావురాలు వెంకన్న మొదలగువారు పాల్గొన్నారు.

# పాఠశాలల్ని సందర్శించిన సిఎంఓ



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):

మండలంలోని పలు పాఠశాలలను గురువారం జిల్లా సిఎంఓ రాజశేఖర్ సందర్శించారు. ఏన్కూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు జన్నారం, ఎర్రబోడు తండా, శ్రీరాంపురం తండ, రంగాపురం తదితర గ్రామా లలోని పాఠశాలలను సందర్శించి భౌతిక వసతులను పరిశీలించారు. ప్రహరి సౌకర్యం, విద్యుత్, మరుగుదొడ్లు, తరగతి గదులు,ల్యాబ్ సౌకర్యం తదితర మౌలిక వసతులు ఉన్నాయా! లేవా! అనే దానిపై పరిశీలన జరిపారు. యుడైస్ ఎలా పూర్తి చేశారు.? బడి బయట పిల్లలు ఎక్కడ ఉన్నారు? సీఆర్ పీలు సర్వే నిర్వహిస్తున్నారా? లేదా! అనే వాటిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, యుడైస్ వెరిఫికేషన్ ఆర్ పి రమేష్, సి ఆర్ పి లచ్చిరం, కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుక్కల గుట్ట భూములు సర్వే నిర్వహిస్తాం

## -రైతులకు తెలియజేసి భూమి హద్దులు తీస్తాం
## -తహసిల్దార్ లూథర్ విల్సన్

రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్

డిసెంబర్ 21 రఘునాథపాలెం మండల పరిధిలోని ఇర్లపూడి రెవెన్యూ పరిధిలో 100 సర్వే నెంబర్ లో గల 180 ఎకరాల భూములను, గత కొంత మంది రైతులు భూమి హద్దులు గుర్తించి ఎక్కువ భూమిని చెట్లపొదులను తొలగించి సాగు చేసుకుంటున్నారు. ఈ విషయమై తాసిల్దార్ లూథర్ విల్సన్ కు పుటాని తండా వాసులు వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన తహసిల్దార్ వెంటనే రెవెన్యూ అధికారులను రంగంలో దింపారు. రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించి హద్దులు తీస్తామని రఘునాథపాలెం ఆర్ఐ ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, గురువారం కుక్కల గుట్ట భూములను పరిశీలించారు. 3 రోజుల్లోగా చాటింపు ద్వారా రైతులకు తెలియజేసి సర్వే నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేర్, శ్రీనివాసరావు, వీఆర్ఏ



ఉపేందర్, పుటాని తండావాసులు, బానోత్ నాగేశ్వరరావు, గుగులోత్ రమేష్, బానోతు రమేష్, భూక్య నరేష్, బానోతు వీరన్న, కుమార్, కిషన్, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టుపై కట్టడాలు మొదలెట్టారు







– నిబంధనలకు తూట్లు పొడుస్తూ నిర్మాణాలు

చుంచుపల్లి, సూర్య,(మేజర్ న్యూస్) – చుంచుపల్లి మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. 1/70 చట్టాన్ని పక్కనపెట్టి నిర్మాణాలు చేస్తున్నది ఒక ఎత్తు అయితే మురుగునీరు కాలువలు పోవాల్సిన కల్వర్టు స్థలాన్ని సైతం అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గంలో అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అధికారాన్ని కోల్పోయింది. ఇది జరిగి నిలబడకడవకముందే ఉద్యమ పార్టీగా చెప్పుకునే కమ్యూనిస్టులు కల్వర్టు స్థలంపై కన్నేసి దర్జాగా నిర్మాణాలకు పూనుకున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే ఒక బినామీ ముందుకు వచ్చి తన కష్టార్జితం అంటూ లేనిపోని సొల్లు కబుర్లు చెబుతూ మభ్యపెడుతున్నాడు. వర్షపు నీరు నిలిచి ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఒకవైపు ప్రజలు నెత్తినూరు బాదుకుంటుంటే ఇవేమీ తమకు పట్టనట్లుగా కొందరి వ్యవహారా శైలి ఉంది. కల్వర్టుపై నిర్మాణాలు ఏంటని ఎవరైనా ప్రశ్నిస్తే సదరు వ్యక్తి వారిపై బూతు పురాణాన్ని అందుకుంటున్నాడు. రెవెన్యూ లెక్కలు సరిగా చూడకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం కొద్ది మంది వ్యక్తుల స్వలాభం కోసం చేస్తున్న ఈ చర్యల వల్ల భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలే జరిగే ప్రమాదం ఉందని విమర్శలు సైతం వినవస్తున్నాయి. గతంలో నాగేశ్వర థియేటర్ వెనుక భాగాన ఉన్న చెరువును సైతం కబ్జా చేసినట్లు తిరువూరుమైన ఆరోపణలు ఉన్నాయి. గత నాలుగు దశాబ్దాల క్రితం అక్కడ చెరువు ఉన్నట్లు పలువురు బహిరంగంగానే చెప్తున్నారు. ఆ చెరువులోకి నీళ్లు వెళ్ళే విధంగా అప్పటి ప్రభుత్వాలు ఈ కల్వర్టు నిర్మాణాన్ని చేసినట్లు స్థానికులు తెలుపుతున్నారు. అయితే ఆ స్థలం తమదేనంటూ కొత్తగా పుట్టుకు వచ్చిన వ్యక్తులు ఇష్ట రాజ్యాంగ నిర్మాణాలు చేస్తూ ఆక్రమణ పర్వానికి శ్రీకారం చుడుతున్నారు. పంచాయితీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఈ అక్రమ నిర్మాణాలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గురుకుల విద్యాలయాల ప్రవేశాలకు ఆహ్వానం



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)– గిరిజన గురుకుల విద్యాలయాలలో 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం ప్రవేశం పొందుటకు గాను అర్హత కలిగిన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఐటిడిఎ పిఓ ప్రతీక్‌జైన్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 2024–25 విద్యా సంవత్సరంలో అన్ని రకాల గురుకుల పాఠశాలలో దళిత, గిరిజన, బహుజనులలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తును వేయడానికి 5వ తరగతిలో ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశం పొందుటకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకొని 2024 జనవరి 6వ తేదీ లోపు రూ.100 రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థి రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, అభ్యర్థి సంతకం, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ మరియు మొబైల్ నెంబర్‌లు పొందుపరచాలని, ప్రవేశ పరీక్ష 11.02.2024న జిల్లాలోని ఎంపిక చేయబడిన కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి- చాగంటి కృష్ణమూర్తి



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– నేటి సమాజంలో యువత చెడు అలవాట్లకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని వాటన్నిటికీ యువత దూరంగా ఉండాలని కవి రచయిత స్వాతంత్ర సమరయోధుడు చాగంటి కృష్ణమూర్తి యువతకు సూచించారు. గురువారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల మహానుభావులపై తాను సుమారుగా 150కి పైగా వ్యాసాలు రాసినట్టు ఆయన తెలిపారు. తాను రాసిన వ్యాసలకు ఢిల్లీ, హైదరాబాద్ లలో 4 అవార్డులు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిదంగా ఖమ్మంలో పుస్తక ప్రదర్శనలో సైతం అప్పటి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం చేసినట్టు తెలిపారు. నేటి సమాజంలో మహిళలపై అత్యాచారాలు, మద్యం వల్లనే అనార్థాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సమాజం మార్పు చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇతరులను దురుసుగా మాట్లాడటానికి తగ్గించుకోవాలని తెలిపారు. మనిషి గ పుట్టినందుకు సాటి మనిషికి సహాయం చేయాలె తప్ప కీడు చేయరాదని పేర్కొన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సహాయకారిగా ఉండాలె తప్ప భారంగా మారకూడదన్నారు. యువత తలుచుకుంటే ప్రతి రంగంలో రాణించవచ్చున్నారు. యువతకు ఏదైతే ఇష్ట ఉంటుందో దాంట్లోనే ప్రతిభ చూపి పైకి రావాలన్నారు. సోమరిపోతుగా తిరుగుబోతుగా చేష్టలు ఉడికిన మనిషిగ తయారు కావద్దని సంకల్ప బలం ఉంటే దేనినైనా సాధించవచ్చు నని ఆయన యువతకు మేలుకొలుపు సందేశం ఇచ్చారు.

# శాఖ గ్రంథాలయాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

– జెకే వద్ద నూతన గ్రంథాలయం ఎమ్మెల్యే చే ప్రారంభం.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – పట్టణంలోని 19 వ వార్డు గోవింద్ సెంటర్ గర్ల్స్ హై స్కూల్ పక్కన గల ప్రభుత్వ శాఖా గ్రంథాలయాన్ని గురువారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పరిశీలించారు. శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ రుక్మిణిని గ్రంథాలయ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. సింగరేణి సి ఎస్ ఆర్ నిధులు రూ 2లక్షలతో 50 రీడింగ్ చైర్స్, 16 ఫైబర్ చైర్స్,8 బీరువాలు, 18 టేబుళ్లను కొనుగోలు చేసినట్లు లైబ్రేరియన్ రుక్మిణి చైర్మన్ కు తెలిపారు. కొనుగోలు చేసిన వాటిని ఆయన పరిశీలించారు. అనంతరం చైర్మన్ దమ్మాలపాటి మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఎదురుగా జే కే కాలనీ లో కోటి రూపాయలతో నిర్మించబడ్డ డిజిటల్ గ్రంథాలయాన్ని పూర్తిస్థాయి కంప్యూటర్స్, ఫర్నిచర్, పుస్తకాలతొ జనవరి మొదటి వారంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. అక్కడ చదువుతున్న విద్యార్థులతో చైర్మన్ మాట్లాడుతూ లైబ్రరీలో సదుపాయాలు సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. యువకులు విద్యార్థులు అందరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని,పుస్తక పఠనం ద్వారా జ్ఞాన పెరుగుదలతో పాటు విజ్ఞానాన్ని కూడా నేర్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ ఇన్చార్జి రుక్మిణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి రంజిత్, ఎర్రా ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# పగడాల సరోజనికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – సీనియర్ జర్నలిస్ట్ న్యూస్ రీడర్ పగడాల చందు మాతృమూర్తి పగడాల సరోజని అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు గురువారం వారి నివాసానికి వెళ్లి పగడాల సరోజని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ ఇద్దరికీ జైలు శిక్ష, జరిమాన.

– పట్టణ సీఐ టీ. కరుణాకర్.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణంలో తాగి వాహనంపై తిరుగుతున్న యువకులను పట్టణ సీఐ టీ కరుణాకర్ తనిఖీలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇరువురు పట్టుబడ్డారు. దీంతో ఇరువురికి గురువారం ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి చంద్రిక రెడ్డి రెండు రోజులు జైలు శిక్ష, రూ 2000 ల జరిమానా విధించినట్లు ఇల్లందు సీఐ టీ. కరుణాకర్ తెలిపారు.

# సింగరేణి కాలరీస్ కంపెనీలో మార్పు కోసం సిఐటియుకు ఓటు వేయాలి.

–ఆల్ ఇండియా సిఐటియు నాయకులు పి రాజారావు.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణిలో మార్పు కోసం విజ్ఞులైన కార్మికులు నీతివంతమైన సీఐటీయూ కు ఓటు వేయాలని ఆల్ ఇండియా సీనియర్ సిఐటియు నాయకులు పి.రాజారావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 27న జరగనున్న సింగరేణి కాలరీస్ కంపెనీ గుర్తింపు సంఘం యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందులోని జై కే ఓసి మైన్ ఫిట్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియా లో ఎక్కడా లేని గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రపంచ బ్యాంకు ఆదేశాల తో నాటి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు తెచ్చి యూనియన్ లను,కార్మికులను యాజమాన్యం చీల్చిందని, రాజా రావు అన్నారు.సింగరేణి సంస్థ ను ప్రైవేటు పరం చేయడం కోసం కుట్ర పన్ని ఎన్నికలు తెచ్చారని,దాని ఫలితంగా లక్షా పందొమ్మి వేలున్న కార్మికులు ముప్పై తొమ్మిది వేల మంది కి కుదించారని అన్నారు. సీఐటీయూ నినాదమే ఐక్యతా పోరాటం అని,కాబట్టి ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు అబ్బాస్, సిరాజ్, అహ్మద్,మట్టేవాడ,సదానందం, అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, కూకట్ల శంకర్,ఆలేటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దరిపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో అనగా గురువారం ఉదయం 10:00 గంటల నుంచి 04:00 గంటల వరకు ఆడిటోరియంలో ప్రముఖ హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా అర్హత, ప్రతిభ కలిగిన 25 మందిని ఎంపిక చేసి వారిని తదుపరి ఇంటర్వ్యూలకి సెలెక్ట్ చేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 23న ఉదయం 10:00 గంటలకు తదుపరి ఇంటర్వ్యూలు ఉంటాయి. ఈ పూల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ కి చుట్టుపక్కల ఉన్న ఖమ్మం, భద్రాచలం, ఇల్లందు, మహబాద్, వరంగల్, సూర్యాపేట, మిర్యాలగూడ, యాదాద్రి భువనగిరి మరియు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఈ ప్రాంగణ నియామకాలకి హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి తరఫున సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్గనైజేషన్ రిక్రూటర్ భాగస్వామి హెచ్ఆర్ ప్రతినిధులు కుమారస్వామి, కుమరేష్, మహమ్మద్ , కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దరిపల్లి కిరణ్ ప్రిన్సిపాల్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ కళాశాలలో ప్లేస్మెంట్ ప్రక్రియ నిరంతరంగా సాగుతుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి ప్లేస్మెంటే లక్ష్యంగా మా కళాశాల "దరిపల్లి ప్లేస్మెంట్ వింగ్" పనిచేస్తుందని అన్నారు. దరిపల్లి విద్యాసంస్థల అధినేత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి కిరణ్ మాట్లాడుతూ కళాశాల నుండి కంపెనీలకు మా దగ్గర నుంచి వచ్చిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు పంపించే విధంగా పని చేస్తుందని తెలిపారు. ప్లేసెమెంట్ ఆఫీసర్ ప్రవీణ్, కళాశాల సిబ్బంది రవిచంద్ర, ప్రభాకర్,ప్రసన్న , పుల్లయ్య, రవికుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జాబ్ మేళాను విజయవంతం చేశారు.

# సిఐటియూ గెలిస్తేనే సింగరేణికి రక్షణ

**–కార్మికుల హక్కుల ను రక్షించుకుందాం**
**– సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి బి. మధు**
**–ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటెయ్యండి**




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సిఐటియూ గెలిస్తేనే సింగరేణికి రక్షణ అని సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు పేర్కొన్నారు. గురువారం సింగరేణి బొగ్గు బావుల వద్ద, కార్పొరేట్ ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బొగ్గు గనుల వద్ద పిట్ మీటింగ్ లు, గేట్ మీటింగులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ లో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి. మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం అక్రమాలతో కాలం వెళ్లదీస్తున్న అవకాశ వాద సంఘాలను ఓడించాలన్నారు. కార్మికుల సొంతింటి కల నెరవేరలంటే సీఐటీయూ సంఘాన్ని గెలిపించాలని కోరారు. పెక్స్ పై ఇన్కమ్ టాక్స్‌ను రద్దు చేయాలని, సింగరేణిలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలకు అడ్డుకట్ట వేయాలంటే సిఐటియుని గెలిపించాలని, యాజమాన్యంకు తలొగ్గి, కార్మికుల జీవితాలను తాకట్టు పెట్టే సంఘాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇప్పటివరకు అధికారంలో ఉన్న యూనియన్లు కార్మికుల హక్కులు కాలరాసే విధంగా సింగరేణి సంస్థను బొగ్గు బ్లాక్లుగా వేరుచేసి ప్రైవేటుపరం చేసే పద్ధతికి శ్రీకారం చుట్టాయని అన్నారు. కార్మికులు కష్టపడి తమ రక్తాన్ని చమట చుక్కగా చేసి శ్రమటోడ్చి పనిచేస్తున్న కార్మికులకు అండగా నిరంతరం సిఐటియు నిలబడిందన్నారు. ప్రైవేటీకరణను కార్మికుల హక్కుల కాపాడేందుకు సిఐటియు కృషి చేసిందని గుర్తు చేశారు. వేతన ఒప్పందాల విషయంలో కార్మికులకు న్యాయం చేసే విధంగా జేబీసీసీఐ సమావేశాల్లో గట్టిగా కొట్లాడి హక్కులు సాధించుకోవడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో సిఐటియు సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, నాయకులు వై వెంకటేశ్వరరావు, కర్ల వీరాస్వామి, వెంకన్న, కే రమేష్ బాబు , నాజర్, సమ్మయ్య , రామ్మూర్తి, డి వీరన్న, భూక్య రమేష్, లిక్కి బాలరాజు, లక్ష్మి , జయశ్రీ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి హై కోర్టులో చుక్కెదురు

**–యధావిధిగా ఈనెల 27న గుర్తింపు సంఘం ఎన్నికలు**




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలను ఆపడానికి, వాయిదా వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా గెలవడానికి ప్రయత్నించిన కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టియూసి యూనియన్ కి గౌరవ హై కోర్ట్ లో చుక్కెదురైందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి సెంట్రల్ సెక్రెటరీ వంగ వెంకట్ పేర్కొన్నారు. గురువారం జరిగిన యూనియన్ ఆఫీస్ బేరర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం, యాజమాన్యం,10 సంఘాలు కుటిల ప్రయత్నాలు చేసాయని, హైకోర్టు న్యాయమూర్తి స్వతహాగా పాలసీ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని తీర్పు చెప్పరన్నారు . యధావిధిగా డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున కార్మికవర్గం అర్థం చేసుకోవాలని, కుట్రలతో, మోసాలతో, రాజకీయనాయకులు అడ్డుపెట్టుకొని పైరవీలు చేసే యూనియన్‌లను సింగరేణి నుండి పారదోలి నిత్యం కార్మికుల వెంట ఉండే ఏఐటీయూసిని గెలిపించ వలసిందిగా కోరారు. ఈ సమావేశంలో కర్పొరేట్ కార్యదర్శి ఎస్ వి రమణమూర్తి, రాము, నాగయ్య రాంశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ ద్వారా 15వందల వాటర్ బాటిల్స్ అందజేత



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– వైకుంఠ ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వారు 15వందల వాటర్ బాటిల్స్ ను భద్రాచలం ఏఎస్పి పంకజ్ సంతోష్ పక్షాన హెడ్ కాన్స్టేబుల్ శంకర్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు కృష్ణయ్య జిల్లా ఉపాధ్యక్షులు గుడుమాసు వెంకట సత్యనారాయణ, భద్రాచలం నియోజకవర్గం వైస్ ఇంచార్జి సముద్రాల అనిల్, ఉపాధ్యక్షులు ఉప్పుటూరి రాధాకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాద బస్టాండ్ స్థలాన్ని పరిశీలించిన తాహసిల్దార్ మహమ్మద్ ముజాహిద్..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మందలపల్లి బస్ స్టాండ్ కు ప్రహరీ గోడను నిర్మాణం చేస్తుండగా గతంలో బస్టాండుకు స్థలం దానం చేసిన ఆలపాటి రామచంద్ర ప్రసాద్ తను బస్టాండ్ కోసం ఇచ్చిన రెండు ఎకరాల స్థలంలో కాక అధికంగా ఆర్టీసీ వారు భూమిని కబ్జా చేసి చుట్టూ ప్రహరీ గోడను నిర్మాణం చేపడుతున్నారని స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ముజాహిద్ కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే తహసిల్దార్ ముజాహిద్ ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్న వివాద బస్టాండ్ స్థలాన్ని గురువారం పరిశీలించారు. త్వరలోనే బస్టాండ్ స్థలాన్ని సర్వే చేపిస్తానని ఇరువర్గాలవారికీ హామీ ఇచ్చారు.

## అండర్-17 బాలికల క్రికెట్ పోటీల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా విద్యాశాఖాదికారి

అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) – రాష్ట్ర స్థాయి పాఠశాల అండర్–17 బాలికల క్రికెట్ పోటీల ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖాదికారి వెంకటేశ్వర చారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఈ పోటీల్లో ఉమ్మడి పది జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ క్రీడాకారులకు వసతి ఏర్పాటు చేసినటువంటి గౌతమి నగర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా క్రీడాకారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి వీరస్వామి, నిర్వాహకులు జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి స్టెల్లా జ్ఞానవతి, గౌతమి నగర్ స్పోర్ట్స్ ఇంచార్జ్ కందుల శ్రీనివాసరావు , వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్ కుమార్, వీరన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



